క్లుప్తంగా

గార్లపాటి కృష్ణదాసుకు నివాళి



కృష్ణదాసు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల బాధ్యులు

సత్తుపల్లిటౌన్: అటవీశాఖ అధికారిగా ఉద్యోగ బాధ్యతలను గార్లపాటి కృష్ణదాసు నిజాయితీ నిర్వర్తించి ఎందరికో ఆదర్శంగా నిలిచారని పలువురు పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన స్థానిక కళాభారతిలో కృష్ణదాసు సంతాప సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసమావేశానికి గార్లపాటి రామకృష్ణ అధ్యక్షత వహించగా, పలువురు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొని కృష్ణదాసుతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇంకా ఈసమావేశంలో లక్కినేని జోగారావు, మట్టా రాగమయి, దయానంద్, చెంచిరెడ్డి, వైకుంఠరావు, కేశవరెడ్డి, ప్రకాశరావు, శర్మ, కృష్ణయ్య, సాంబశివరెడ్డి, బాల నాగేశ్వరరావు, గట్టే వాసు, జీ.వీ.రమణ, సోమిరెడ్డి, బోడేపూడి బాబు, మహేష్, మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

వేంసూరు: సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ అన్నారు. వేంసూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు వంద గజాల ఇంటి స్థలం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. అలాగే, ప్రతిపక్షాల నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేకు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఉమామహేశ్వరరావు, చంద్రశేఖర్, ఐ.కృష్ణ, శ్రీనివాసరెడ్డి, కాంతారావు పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందచేస్తున్న ఎస్సై, తదితరులు

ఎర్రుపాలెం: మండలకేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు దేవరకొండ వెంకటేశ్వర్లు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎస్ఐ ఎం.సురేష్, పెగళ్లపాడు సర్పంచ్ సగ్గుర్తి రాజేశ్వరి, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ ఆదివారం వెంకటేశ్వర్లుకు రూ.10వేల నగదు, 25 కేజీల బియ్యం అందచేశారు. కార్యక్రమంలో సగ్గుర్తి వెంకటనారాయణ, ముత్యాలరావు, నర్సింహారెడ్డి, రాంబాబు, కృష్ణచైతన్య, వెంకటరత్నం, చంటి పాల్గొన్నారు.

'హాథ్ సే హాథ్' యాత్ర

ఎర్రుపాలెం: మండలంలోని లక్ష్మీపురంలో ఆదివారం హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటా పర్యటిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యత, అమలుచేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. పీసీసీ సభ్యుడు శీలం ప్రతాపరెడ్డి, ఎంపీటీసీ తల్లపురెడ్డి ప్రవల్లిక, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డితో పాటు బండారు నర్సింహారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, గుడేటి బాబురావు, దేవరకొండ శ్రీను, యన్నం పిచ్చిరెడ్డి, లింగాల నాగేశ్వరరావు, వాకా స్రవంతి, బోస్, జనార్దన్, రాజేష్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై దృష్టి

ఏన్కూరు: రైతులు సంప్రదాయ పంటలతో పాటు చిరుధాన్యాల సాగుపై కూడా దృష్టి సారించాలని బీజేపీ నాయకుడు కొవ్వూరి నాగేశ్వరావు కోరారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని భగవాన్ నాయక్ తండాలో రైతులకు ఆదివారం బీజేపీ నాయకులు అవగాహన కల్పించారు. చిరుధాన్యాల వాడకం ఆరోగ్యానికి మంచిదని గుర్తించిన నేపథ్యాన సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు గుగులోతు రాములు, బి.శంకర్, గుగులోతు సంతోష్ పాల్గొన్నారు.

గుండెపోటుతో మృతి

కల్లూరు రూరల్: మండలంలో వేర్వేరు గ్రామాల్లో ఆదివారం ఇద్దరు మహిళలు గుండెపోటుతో మృతి చెందారు. వాచ్యానాయక్ తండాలో బానోతు లక్ష్మి(45)కి గుండెపోటు రాగా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. అలాగే, పెద్ద కోరుకొండికి చెందిన వేల్పుల జమలమ్మ (50) సైతం కన్నుమూసింది. జమలమ్మ మృతదేహం వద్ద సర్పంచ్ వేము రత్తయ్య, నాయకులు అన్నంరాజు, హన్మంతరావు, విష్ణు, నర్సింహారావు, అభిలాష్ నివాళులర్పించి కుటుంబీకులకు ఆర్థికసాయం అందజేశారు.

రాయన్నపేట.. ఇంకెన్నడన్నా ?!





నిరుపయోగంగా మారిన రాయన్నపేట ఎత్తిపోతల పథకం (ఇన్‌సెట్) కాలిపోయిన విద్యుత్ మోటార్లు

- నిరుపయోగంగా మారిన ఎత్తిపోతల పథకం
- కాలిపోయిన మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు
- రూ 9.20 లక్షలు మంజూరైనా మొదలుకాని మరమ్మతు పనులు

బోనకల్: మండలంలోని రాయన్నపేట వద్ద వైరా నదిపై రూ.9 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా దర్శనమిస్తోంది. కలకోట, రాయన్నపేట, ఆళ్లపాడు గ్రామాల రైతులకు చెందిన 1,100 ఎకరాల భూమిలీ పథకం కింద సాగవుతోంది. ఈ పథకాన్ని 2014లో ఆనాటి ప్రభుత్వ చీఫ్ విప్ మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించగా.. ఆనాటి నుంచి 2019 వరకు ఐదేళ్ల పాటు భూములకు సక్రమంగానే నీరందింది. ఆతర్వాత పథకానికి చెందిన మూడు మోటార్లలో రెండు, నీటిని ఎక్కించే కంప్లసర్ మోటార్ కాలిపోయింది. అలాగే, విద్యుత్ హెచ్చుతగ్గులతో ట్రాన్స్‌ఫార్మర్ కూడా కాలిపోయింది. ఇక అంతే.. ఎత్తిపోతల మూలన పడగా పట్టించుకునే వారే కరువయ్యారు.

నిధులు మంజూరైనా నిర్లక్ష్యమే

ఎత్తిపోతల పథకం మూలనపడడంతో కొందరు రైతులు కలకోట చెరువుకు మోటార్లు అమర్చి సాగునీరు పెట్టుకుంటున్నారు. మిగతా వారికి ఆ వెసలుబాటు లేక 500 నుంచి 600 ఎకరాల భూమి బీడుగానే దర్శనమిస్తోంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లడంతో కనికరించి మరమ్మతుల కోసం రూ.9.20 లక్షలు మంజూరు చేశారు. అసలైతే పనులు పూర్తయ్యేందుకు కనీసం రూ.20లక్షలు అవసరమవుతాయి. కానీ అరకొరగా నిధులు మంజూరు చేయడంతో పూర్తిస్థాయి మరమ్మతు సాధ్యం కాదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న నిధులతోనైనా పనులు చేపట్టకపోగా అన్నదాతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మూడు గ్రామాల రైతులకుఉపయోగపడే ఈ లిఫ్ట్ మరమ్మతుపై ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

మరమ్మతు పనులు చేపట్టాలి



ఎత్తిపోతల పథకం మూడేళ్లుగా నిరుపయోగంగా ఉంది. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మరమ్మతుల కోసం అరకొరగా నిధులు కేటాయించారు. ఆ పనులు కూడా ప్రారంభం కాలేదు. ఇకనైనా మరమ్మతు పనులు ప్రారంభించాలి.

– కర్నాటి రామకోటేశ్వరరావు, రైతు, రాయన్నపేట

బీడుభూములుగా మారాయి



ఎత్తిపోతల పథకం మోటార్లు కాలిపోవడంతో సాగు భూమి బీడుగా మారింది. ఏళ్లు గడుస్తున్నా మరమ్మతు పనులపై ఎవరూ దృష్టి సారించడం లేదు. సాగునీటి కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. త్వరగా పనులు చేపట్టి పథకాన్ని అందుబాటులోకి తీసుకురావాలి.

– మారుపల్లి ప్రేమ్‌కుమార్, రైతు, రాయన్నపేట

అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేశాం



లిఫ్ట్ మరమ్మతుల కోసం నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేశాం. అరకొర నిధులు మంజూరు చేసి నెలలు గడుస్తున్నా పనులు చేయడం లేదు. వచ్చే ఖరీఫ్ నాటికైనా మరమ్మతు పనులు చేపట్టి ఎత్తిపోతల పథకం సాగునీరు అందేలా చూడాలి.

– చావా నాగేశ్వరరావు, రైతు, రాయన్నపేట

బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు గర్హనీయం..

తల్లాడ: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఆయన అనుచరులు ఇటీవల మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు తనపై చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. తల్లాడలో ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో తనను సత్తుపల్లిలో కార్యకలాపాలు చేపట్టవద్దని సండ్ర చేసిన విజ్ఞప్తితోనే తాను ఆగానని, ఈ విషయాన్ని గుర్తుంచుకుని అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు. తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొన్న తనకు రాజకీయాలు కొత్త కాదని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకులు నారపోగు వెంకటేశ్వరరావు, గణేశుల రవి, గోపిశెట్టి వెంకటేశ్వర్‌రావు, ఎర్రి నర్సింహారావు, తుమ్మలపల్లి రమేష్, తూము వెంకటనారాయణ, యరమల వెంకటేశ్వర్‌రెడ్డి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, శ్రీను, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదు...

తల్లాడ: రెండుసార్లు సత్తుపల్లి ఎమ్మెల్యే వెంకటవీరయ్యపై పోటీ చేసి ఓడిపోయిన పిడమర్తి రవికి ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు నాయకులు మోదుగు ఆశీర్వాదం, కాంపాటి జమలయ్య, ఎక్కిరాల సుదర్శన్, ఆదూరి వెంకటేశ్వర్లు తదితరులు తల్లాడలో ఆదివారం రాత్రి మాట్లాడుతూ నియోజ కవర్గంలో గ్రామాల పేర్లు సరిగా తెలియని రవి.. ఎమ్మెల్యేను విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు.

యడ్లబంజర్‌లో మాజీ మంత్రి పూజలు

పెనుబల్లి: మండలంలోని యడ్లబంజర్ రామాలయంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పూజలు నిర్వహించారు. ఇటీవలే ప్రతిష్ఠించిన ఆలయాన్ని సందర్శించిన ఆయన పూజలు చేయగా గ్రామస్తులు సన్మానించారు. అనంతరం పాతకారాయిగూడెంలో పలువురి కుటుంబాలను పరామర్శించారు. నాయకులు సోమరాజు సీతారామారావు, గోపిశెట్టి సుబ్బారావు, తోట రామారావు, యడ్ల సుబ్బారావు, జంపా వియన్నబాబు, మరకాల నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూక్యా శ్రీను సేవలు మరువలేనివి

కొణిజర్ల: సీపీఐ సీనియర్ నాయకుడు, ప్రజానాట్యమండలి కళాకారుడిగా భూక్యా శ్రీను సేవలు మరువలేనివని సీపీఐ నాయకులు పీ.వీ.రావు, కొణపర్తి విష్ణుమూర్తి కొనియాడారు. తనికెళ్లలో భూక్యా శ్రీను వర్ధంతి ఆదివారం జరగగా వారు మాట్లాడారు. నాయకులు యాసా వెంకటేశ్వరరావు, పెదమళ్ల రతమయ్య పాపిట్ల ఏసు, పిన్నం పుల్లయ్య, లేడిబోయిన నాగేశ్వరరావు, అన్నారపు శ్రీను, ఆదిలక్ష్మి, అపర్ణ పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



సరుకులు అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లి: జమాతే ఇస్లామి హింద్ సత్తుపల్లి శాఖ ఆధ్వర్యాన శనివారం పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మంచి కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కే.రఫీ, జామే మసీద్ సదర్ ముక్రరం, జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు పఠాన్ మున్వర్ ఖాన్‌తో పాటు అమీరుద్దీన్, బాషా, జానీ, నజీర్, షరీఫ్, కిన్లే బాషా పాల్గొన్నారు.

ఊరూరా తిరునాళ్లు



కల్లూరు రూరల్ : బత్తులపల్లి జాతరలో పాల్గొన్న మాజీ ఎంపీ శ్రీనివాసరెడ్డి



కొణిజర్ల : బస్వాపురంలో ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



తల్లాడ : అన్నారుగూడెంలో అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

సాక్షి నెట్‌వర్క్: ఇసత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఉత్సవాల సందడి నెలకొంది. ఆదివారం గ్రామదేవతల తిరునాళ్లతో పాటు పండుగలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల ఊరేగింపులు, అన్నదానాలు ఏర్పాటుచేశారు. ఈమేరకు సత్తుపల్లి మండలంలోని తుమ్మూరులో శ్రీపెద్దమ్మతల్లి అమ్మవారి తిరునాళ్ల నిర్వహించగా డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు పూజలు చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. తల్లాడ మండలంలోని అన్నారుగూడెంలో అంకమ్మ జాతర సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి పూజల్లో పాల్గొన్నారు. కల్లూరు మండలం బత్తులపల్లిలో పెద్దమ్మతల్లి జాతర గత సోమవారం ప్రారంభం కాగా, ప్రత్యేక పూజలతో ఆదివారం ముగిసింది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహా పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కొణిజర్ల మండలం బస్వాపురంలో దుర్గామాత బోనాల ఉత్సవాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఇంటి నుంచి ప్రభలు తయారు చేసుకుని ఊరిలో ఘనంగా ఊరేగించి బోనంతో ఆలయానికి చేరుకుని అమ్మ వారికి సమర్పించారు. కారేపల్లి మండలం పేరుపల్లిలో శ్రీగురువమ్మతల్లి జాతర జరుగుతుండగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పూజలు చేశారు. ఏన్కూరు మండలం గంగుల నాచారంలో మూడేళ్ల సారి చేసే పూజల్లో భాగంగా శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు గ్రామదేవత అయిన బొడ్రాయి, ముత్యాలమ్మకు అభిషేకాలు చేసి బోనాలు సమర్పించారు. ముదిగొండ మండలం అమ్మపేట శ్రీవెలగొండ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శేషాచార్యులు, అర్చకులు గుంటూరు వెంకటరమణాచార్యులు, గుంటూరు పవన్‌కుమార్ ఆచార్యులు, శేతుపవనాచార్యులు ఆధ్వర్యాన ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ముదిగొండ : అమ్మపేటలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



సత్తుపల్లిరూరల్: తుమ్మూరులో పెద్దమ్మతల్లికి పూజలు చేస్తున్న విజయబాబు, నాయకులు



ఏన్కూరు : గంగుల నాచారంలో గ్రామదేవతలకు పూజలు చేస్తున్న భక్తులు

ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి

ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర



పెనుబల్లి : కరపత్రాలు అందజేసి సమ్మేళనానికి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

పెనుబల్లి : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యాన పెనుబల్లి మండలం లంకాసాగర్ క్రాస్ రోడ్డులో ఈనెల 12న నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. ఈమేరకు ఆదివారం పెనుబల్లిలోని బీసీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సమ్మేళనానికి రావాలని ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ కోటగిరి సుధాకర్‌రావు ఇంట్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణపై అక్కసు వెళ్లగక్కారని ఎద్దేవా చేశారు. అనంతరం మండలంలోని పాతకారాయిగూడెం, బయ్యన్నగూడెం, కొండ్రుపాడు, అడవిమల్లె గ్రామాల్లో పలువురి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈకార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, సీడీసీ చైర్మన్ ముక్కర భూపాల్‌రెడ్డితో పాటు మందడపు అశోక్‌కుమార్, తావునాయక్, చీపి లక్ష్మీకాంత, చింతనిప్పు సత్యనారాయణ, తిరుమలశెట్టి నాగదాసు, భుక్యా ప్రసాద్, తాళ్లూరి శేఖర్‌రావు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో ప్రచారం..



సత్తుపల్లి టౌన్ : సమ్మేళనానికి ఆహ్వానం పలుకుతున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పట్టణంలో ఈనెల 11న జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి రావాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ కోరారు. పట్టణంలోని 23వ వార్డులో ఆదివారం ఆయన ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు. టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కే.రఫీ, మల్లూరు అంకమరాజు, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసుతో పాటు ఎస్.కే.చాంద్‌పాషా, రూత్ క్రిస్టియానా, మౌలాలీ, గుండ్ర రఘు, మేకల భవాని, గండ్ర ఉషశ్రీ, పంతంగి సాంబశివరావు, వల్లభనేని పవన్, అశోక్, కృష్ణ, రాజ్‌కుమార్, సతీష్, వీరేందర్, మరికంటి శ్రీను, అఖిల్ పాల్గొన్నారు.

'మధిర'లో గులాబీ జెండా ఎగురవేద్దాం..

- జెడ్పీ చైర్మన్ కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల
- నాగులవంచలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమలరాజ్, పక్కన కోటేశ్వరరావు, తదితరులు

చింతకాని: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేలా బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని నాగులవంచలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యాన ఆత్మీయ సమ్మేళణం నిర్వహించారు. ఈ సమావేశంలో కమల్‌రాజ్, కొటేశ్వరరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్నే ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని, రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి రావడం కాయమని చెప్పారు. దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన దళితబంధు యూనిట్ల గ్రౌండింగ్‌లో చింతకాని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బొమ్మెర రామ్మూర్తి, గురిజాల హన్మంతరావు, పానుగోటి రత్నాకర్, మంకెన రమేష్, వంకాయలపాటి లచ్చయ్య, నల్లమోతు శేషగిరిరావు, పెంట్యాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలి



ఇఫ్తార్‌లో పాల్గొన్న సంభాని, తదితరులు

పెనుబల్లి: ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామనే హామీని ప్రభుత్వం నెరవేర్చాలని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పెనుబల్లి మండలం లంకపల్లి మసీదు ఆవరణలో ఆదివారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా సంభాని మాట్లాడుతూ ముస్లిం ఆర్థికాభ్యున్నతి, సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. పీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, నాయకులు వడ్లమూడి కృష్ణయ్య, కొండూరు కిరణ్, మేకతొట్టి కాంతయ్య, ఫకీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ఈస్టర్

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



వైరా : ఈస్టర్ ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: ఏసు పునరుత్థానికి సూచికగా క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. మత పెద్దలు, ఫాస్టర్లు ఏసుక్రీస్తు మహిమలను వివరించారు. వైరా బ్రాహ్మణపల్లి 7వ వార్డులోని చర్చిలో జరిగిన ప్రార్థనలకు ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరయ్యారు. జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, బీఆర్ఎస్ నాయకులు ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జునరావు, మోహనరావు, రవి, బీబా సాహెబ్, శ్రీను, సురేష్, మనోహర్, రాము పాల్గొన్నారు.

- **సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్/కల్లూరు/కల్లూరు రూరల్/తల్లాడ/పెనుబల్లి:** ఈస్టర్ పర్వదినాన్ని సత్తుపల్లిలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కల్లూరు సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థనలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతాయ్ హాజరుకాగా, పాపబత్తిన నగేష్, వేము దినాకర్, రవితేజ, పెరుమాళ్లు, దామాల రాజు, జానీ, ఎస్.కే.బాజీ, గుగులోత్ సీతారాములు, కృష్ణ, కంభంపాటి కాంతారావు పాల్గొన్నారు. అలాగే, తల్లాడ లూర్దుమాత ఆలయంలో ఫాదర్ సురేష్ ఆధ్వర్యాన ప్రార్థనలు నిర్వహించగా ఫాదర్ క్రీస్తుబాబు, అవినాష్, మూకర ప్రసాద్, చార్లెస్, లూర్దు, జయరాజు, బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఇంకా పెనుబల్లి బైబిల్ మిషన్ చర్చిలో బిషప్ రాకడ రాజతో పాటు వివిధ చర్చిల్లో ఫాస్టర్లు ప్రార్థనలు చేశారు. కాగా, కల్లూరు మండలం పెద్దకోరుకొండిలోని సునీత జోజప్ప దేవాలయ ఆవరణలో క్రైస్తవులు ఈస్టర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయగా ఫాస్టర్లు ఏసు బోధనలను వివరించారు.



ఎర్రుపాలెం : బనిగండ్లపాడులో సందేశం ఇస్తున్న చర్చి ఫాదర్ ఆంథోని



సత్తుపల్లి రూరల్ - సత్తుపల్లి చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు

మధిర/ఎర్రుపాలెం: మధిర, ఎర్రుపాలెం మండలాల్లో ఈస్టర్‌ను క్రైస్తవులు వేడుకగా జరుపుకున్నారు. మధిరలోని సిరిపురం బాలయేసు చర్చితో పాటు ఎర్రుపాలెం మండలంలోని గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఫాదర్లు ఏసు బోధనలను వివరించి ప్రార్థన చేశారు.

ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయాలి

చింతకాని: ఈనెల 14నుంచి 21వరకు నిర్వహించనున్న సీపీఐ ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. మండలంలోని నేరడలో ఆదివారం యాత్ర పోస్టర్లను ఆవిష్కరించాక వారు మాట్లాడుతూ బీజేపీ హటావో – దేశ్‌కీ బచావో నినాదంతో కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దూసరి శ్రీరాములు, పావులూరి మల్లికార్జున్‌రావు, కూచిపూడి రవి, దూసరి గోపాలరావు, పెరిక ప్రభాకర్, షేక్ దస్తగిరి పాల్గొన్నారు.